## Print Media Coverage

| Publication | Edition | Page No. |
| --- | --- | --- |
| Eenadu | Hyderabad | 6 |

# ప్రభుత్వ పాఠశాలలు ఎప్పటికీ ఘనమే

● ఎస్‌సీఈఆర్‌టీ సంచాలకుడు ● సందడిగా గతి ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవాలు






వజ్రోత్సవాల సందర్భంగా సర్కారు బడి చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

**బంజారాహిల్స్, న్యూస్‌టుడే:** బంజారాహిల్స్‌లోని గతి ప్రభుత్వ ఉన్నతపాఠశాల వజ్రోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. బంజారాహిల్స్‌లోని సెయింట్ ఆల్ఫోన్సా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ వేడుకలకు స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సంచాలకుడు ఎ.సత్యనారాయణరెడ్డి, హైదరాబాద్ జిల్లా డీఈఓ సుబ్బారెడ్డి, గతి సంస్థ మార్కెటింగ్ విభాగాధిపతి డోరతీపాల్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పాఠశాల వజ్రోత్సవాలు నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బంజారాహిల్స్ వంటి ప్రాంతంలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఓ ప్రభుత్వ పాఠశాల అంచెలంచెలుగా ఎదుగుతూ విద్యార్థులను తీర్చిదిద్దడం గర్వకారణమన్నారు. డోరతీపాల్ మాట్లాడుతూ తమ సంస్థ సహాయం అందిస్తున్న పాఠశాల వజ్రోత్సవాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, రీమిక్స్ నృత్యాలు, దేశభక్తి గీతాలు ఉర్రూతలూగించాయి. కార్యక్రమాల్లో భాగంగా ప్రధానోపాధ్యాయులు రామలింగయ్య పాఠశాల అభివృద్ధిని, అంచెలంచెలుగా ఎదిగిన వైనాన్ని వివరించారు. ఉత్తమ ప్రతిభ చూపిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఖైరతాబాద్ జోన్ ఉప విద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగయ్య, పాఠశాల తల్లిదండ్రుల సంఘం అధ్యక్షులు సాయికృష్ణ ప్రసాద్, సినీ హాస్యనటుడు అంబటి శ్రీనివాస్, సెయింట్ ఆల్ఫోన్సా పాఠశాల ప్రిన్సిపాల్ మార్రెడ్డి, నవయువ నిర్మాణ్ సంస్థ ప్రతినిధి నవీన్‌యాదవ్, పూర్వవిద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు సులోచన, జగన్మోహన్‌గౌడ్, రమేష్‌బాబు తదితరులు హాజరయ్యారు.

| Publication | Edition | Page No. |
|---|---|---|
| Namasthe Telangana | Hyderabad | 7 |

# ఘనంగా గతి ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం




సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**బంజారాహిల్స్, ఫిబ్రవరి16(టీమీడియా):** బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 7లోని గతి ప్రభుత్వ పాఠశాల 60వ వార్షికోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని సెయింట్ ఆల్ఫన్సస్ స్కూల్ మైదానంలో జరిగిన ఈ వార్షికోత్సవ కార్యక్రమాల్లో విద్యార్థినీ విద్యార్థులు తమ ఆటపాటలతో ఆహూతులను అలరించారు. దేశభక్తిని ప్రబోధించే గీతాలలో వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎ.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల నిర్వాహణ చాలా కష్టతరమైపోయిన ఈ రోజుల్లో ప్రైవేట్ పాఠశాలల పోటీని తట్టుకుంటూ 60 సంవత్సరాలుగా విజయవంతంగా నడుస్తున్న గతి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను భరించలేని ఎంతోమంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, ఈ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు విద్యనందిస్తున్న ఈ ప్రభుత్వ పాఠశాల నిర్వహణలో గతి సంస్థ కృషి ఎంతో ఉందని పాఠశాల హెడ్‌మాస్టర్ రామలింగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారులు సుబ్బారెడ్డి, జిల్లా ఉపవిద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, ఫాదర్ ఎ.మర్‌రెడ్డి, గతి ఫౌండేషన్ ప్రతినిధి మిసెస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎస్సీఆర్టీ డైరెక్టర్ సత్యనారాయణ, విద్యాధికారి సుబ్బారెడ్డి, ఉపవిద్యాధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు



ప్లకార్డులను చేతబూని స్వాగతం పలుకుతున్న విద్యార్థినులు

| Publication | Edition | Page No. |
|---|---|---|
| Sakshi | Hyderabad | 7 |

# •అద్భుత ప్రదర్శన






బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 7లోని గతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా విద్యార్థుల ప్రదర్శనలు అబ్బురపరిచాయి. శనివారం జరిగిన ఈ వేడుకలకు జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారెడ్డి, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఉర్రూతలూగించాయి. నిజాం నవాబుల పరిపాలనలో హైదరాబాద్ రాష్ట్రానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన మెహదీ నవాబ్‌జంగ్ ఈ పాఠశాలను నిర్మించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిభ చూపిన ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాలను సొంత నిధులతో నిర్మించిన గతి కార్గో అధినేత మహేంద్ర అగర్వాల్, డిప్యూటీ ఈఓ వెంకటేశ్వర్లు, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రామలింగయ్యలు వేడుకల్లో పాల్గొన్నారు.

*- న్యూస్‌లైన్, బంజారాహిల్స్*

| Publication | Edition | Page No. |
| --- | --- | --- |
| Andhra Jyothi | Hyderabad | 8 |




సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

## ఘనంగా ప్రభుత్వ పాఠశాల డైమండ్ జూబ్లీ

బంజారాహిల్స్: గతి ఫౌండేషన్ సహాయంతో నడుస్తున్న బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 7లోని ప్రభుత్వ పాఠశాల డైమండ్ జూబ్లీ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. డీఈఓ సుబ్బారెడ్డి, డిప్యూటీ డీఈ వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు రామలింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.